

ముఫ్వన్నెల జెండా మురిసింది. గణతంత్ర దిన సంబరం అంబరాన్నంటింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల వద్ద జాతీయ జెండా రెపరెపలాడగా వక్తలు మహనీయుల త్యాగాలు స్మరించుకున్నారు.

నగరపాలకలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ భార్గవ్‌తేజ



మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని



కేడీసీసీ బ్యాంకు వద్ద..



డీసీఎంఎస్ జిల్లా కార్యాలయం వద్ద..



ఏపీఎస్పీ పటాలంలో..



గడ్డావీధిలోని మదరసాలో..

మురిసిన మువ్వన్నెల జెండా

● నగరంలో ఘనంగా గణతంత్ర వేడుకలు ● విద్యా సంస్థల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ● మహనీయుల వేషధారణల్లో ఆకట్టుకున్న విద్యార్థులు

సాక్షి నెట్ వర్క్: నగరంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ భార్గవ్‌తేజ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, మున్సిపల్ ఈఈ శేషసాయి, టీపీఓ వెంకటలక్ష్మి, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుకా, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

● కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ వి. వెంకట రంగారెడ్డి జాతీయ జెండాను ఎగురేశారు. ఆసుపత్రిలో ఉత్తమ వైద్య అధ్యాపకులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి, సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో ఆ సంస్థ చైర్మన్ సుభాష్‌చంద్రబోస్, అటవీ శాఖ కర్నూలు సర్కిల్ కార్యాలయంలో సీసీఎఫ్ రామకృష్ణ, డీఎఫ్ఓ శివశంకర్‌రెడ్డి, సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహించిన వేడుకల్లో కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర, విజ్ఞాన పీఠంలో వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ జెండాను ఆవిష్కరించారు.



ఆర్‌యూలో దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న విద్యార్థులు



మాట్లాడుతున్న ఆర్‌యూ వీసీ సుధీర్ ప్రేమ్‌కుమార్



మాట్లాడుతున్న ఉర్దూ వర్సిటీ వీసీ రహమాన్

● జల వనరుల శాఖ కర్నూలు ప్రాజెక్ట్స్ సీఈ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో డిప్యూటీ సీఈ ఎస్.లక్ష్మణ్ నాయక్, సూపరింటెండెంట్ కమలాకర రావు, తదితరులు పాల్గొన్నారు.

● ఏపీఎస్పీ పటాలంలో...

కర్నూలు ఏపీఎస్పీ రెండో పటాలంలో కమాండెంట్ రవిశంకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. పటాలంలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం పటాలంలోని ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో కమాండెంట్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి విద్యార్థులకు ఎన్‌సీసీ సర్టిఫికెట్లు అందజేశారు.

● ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో...

క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ కృష్ణకాంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐలు నాగరాజు యాదవ్, శ్రీనివాస రెడ్డి, ఆర్ఐ శివారెడ్డి, ఎస్ఐలు మల్లికార్జున, చంద్రకాంత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

● డీఐజీ కార్యాలయంలో...

కర్నూలు బీక్యాంప్‌లోని పోలీస్ రేంజ్ కార్యాలయంలో డీఐజీ సెంథిల్ కుమార్ జెండా వందనం గావించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ మేనేజర్‌వాసుదేవ్, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

● సెట్కూరు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సెట్కూర్ సీఈఓ పి.వి.రమణ, మేనేజర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ రాజేశ్వరీ పాల్గొన్నారు.

● స్థానిక జిల్లా పరిషత్ పాత కార్యాలయ ఆవరణలో డీఎల్‌డీఓ బాలక్రిష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి పార్థసారథి, సిబ్బంది పాల్గొన్నారు.

● నగరంలోని మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో 25వ వార్డు కార్పొరేటర్ సిట్రా సత్యనారాయణమ్మ, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్రా పేరయ్య, సుధాకర్, కోశాధికారి నజీర్ అహమ్మద్, మాజీ అధ్యక్షులు శేషిరెడ్డి, పురుషోత్తం, కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, మునీర్, సూర్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● ప్రకాష్‌నగర్ ఆవోపా కార్యాలయంలో అధ్యక్షుడు మేడా సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో 27 మంది రక్తదానం చేశారు. కన్వీనర్ నాగేశ్వరరావు, సెక్రెటరీ మురళీకృష్ణ పాల్గొన్నారు.

● స్థానిక అబ్బాస్‌నగర్‌లోని పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన 75వ గణతంత్ర వేడుకలకు ఎమ్మెల్యే కాటసాని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, కార్పొరేటర్లు లక్ష్మీకాంతరెడ్డి, పల్లె శారదమ్మ, జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ రామచంద్ర రావు, కర్నూలు డివిజన్ సబ్ ట్రెజరీ అధికారులు రఘువీర్, విక్రాంత్, పెన్షనర్ల సంఘం కోశాధికారి పి.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

● కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి , కొండారెడ్డి బురుజు సమీపంలోని బహుళార్థ పశువైద్యశాలలో డిప్యూటీ డాక్టర్ హేమంత్‌కుమార్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలంలో డీడీ రాజశేఖర్, జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రంలో ఏడీ డాక్టర్ రవిబాబు, సీ.క్యాంపు రైతుబజారులో ఎస్టేటు అధికారి హరీష్‌కుమార్, శివ కుమార్, మార్కెటింగ్ శాఖ జిల్లా కార్యాలయంలో ఏడీ నారాయణమూర్తి, జిల్లా సహకార శాఖ కర్నూలు డివిజన్ కార్యాలయంలో డీసీఓ రామాంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద నిర్వహించిన వేడుకల్లో చైర్ పర్సన్ ఎస్వీ విజయమనోహరి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపు నిచ్చారు. సీఈఓ రామాంజనేయులు, డైరెక్టర్ వెంకటరమణారెడ్డి,డీఆర్ ఓఎస్‌డీ నాగలింగేశ్వరి,డీజీఎంలు సునీల్‌కుమార్, నాగిరెడి, చీఫ్ మేనేజర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

● జిల్లా వ్యవసాయ సహకార మార్కెటింగ్ సొసైటీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. చైర్ పర్సన్ సీహెచ్ శిరోమణి మద్దయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీసీఎంఎస్ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో బిజినెస్ మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

● కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీలో చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ బీమేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ సెక్రటరీ గోవిందు, అసిస్టెంటు సెక్రటరీ పాల్గొన్నారు.

● కలెక్టరేట్ పక్కన ఉన్న విజయ పాల డెయిరీలో మేనేజర్ విజయకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు కె. బాబురావు, నాయకులు మూలింటిమారెప్ప, పీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.సుధాకర బాబు,పీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఎస్‌డీపీఐ ఆధ్వర్యంలో ఆజాద్ చౌక్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జహంగీర్ అహ్మద్, కేవీపీఎస్ ఆధ్వర్యంలో పాతబస్టాండ్‌లో జిల్లా కార్యదర్శి ఎండీ ఆనంద బాబు పాల్గొని మాట్లాడారు.

● టీజీవీ కళాక్షేత్రంలో గణతంత్ర వేడుకల్లో దేశభక్తి గేయాలకు కళాకారులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, అంజన్‌బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

● రాజ్‌విహార్ కూడలిలో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ముస్లిం మత పెద్దలతో కలిసి గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ మిలాద్ కమిటీ అధ్యక్షుడు షాఫీ పాషా ఖాద్రి సాహెబ్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నూరుల్లా ఖాద్రి సాహెబ్,హాజ్ కమిటీ సభ్యులు మన్సూర్ మౌలానా, షావలీ మౌలానా, అబ్దుల్ రెహ్మాన్, మున్నా, సాధిక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

● ప్రతి ఒక్కరూ దేశానికి స్వాతంత్య్రం సాధించి పెట్టిన సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని కొత్తపేట యూసుఫ్ మసీదు ముతవల్లి సయ్యద్ ఖాలిద్ అన్నారు. నగరంలోని పాతబస్టాండ్ గడ్డా వీధిలోని మదరసా –అల్– ఫల్హాలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఖాజీ ముతహిర్ జునైద్ ఫసల్, విద్యార్థులు పాల్గొన్నారు.

● కల్లూరు అర్బన్ 21వ వార్డు డాక్టర్స్ కాలనీలోని సంస్కృతి పార్కులో జి.జె.సుకుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్, త్రోబాల్, రన్నింగ్ రేస్ మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో 20వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాలచంద్రా రెడ్డి, ధర్మ, గోవర్ధన్ రెడ్డి, భీమశంకర్ రెడ్డి, రంగారెడ్డి, సుకన్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో..

కర్నూలు సిటీ: గణతంత్ర వేడుకలు విద్యా సంస్థల్లో ఘనంగా జరిగాయి. క్లస్టర్ యూనివర్సిటీలో వీసీ డీవీఆర్ సాయిగోపాల్ పాల్గొని జెండాను ఎగురవేశారు. ఇందులో ఆ వర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు, సిల్వర్‌జూబ్లీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.వి.వి.ఎస్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

● ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్(ఐఐఐటీడీఎం)లో నిర్వహించిన వేడుకల్లో డైరెక్టర్ డీవీఎల్ఎన్ డా. సోమయాజులు, రిజిస్ట్రార్ గురుమూర్తి పాల్గొన్నారు. క్యాంపస్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 60 మంది విద్యార్థులు, 20 మంది అధ్యాపకులు రక్తదానం చేశారు.

● స్థానిక మాధవినగర్‌లోని నారాయణ స్కూల్‌లో మహమ్మద్ అల్తాఫ్ , సాయి సుబ్బయ్య విద్యా సంస్థల్లో కరస్పాండెంట్ పి.బి.వి సుబ్బయ్య, ప్రభుత్వ వొకేషనల్ కాలేజీలో ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, మైపర్ కాలేజీలో అకడమిక్ డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్, ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి, రవీంద్ర విద్యా సంస్థల్లో ఆ విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు జి.పుల్లయ్య, సీరాక్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ఆ స్కూల్ అధినేత జీఎండీ ఇబ్రహీం, ఆయుష్మాన్ నర్సింగ్ కాలేజీలో ప్రిన్సిపల్ జి.సలోమి జాతీయజెండాను ఆవిష్కరించారు.



ట్రిపుల్ ఐటీడీఎంలో ..

● స్థానిక గాయత్రీ ఎస్టేట్‌లోని గీతాంజలి నర్సింగ్ కళాశాలలో కరస్పాండెంట్ పెరుగు విజయవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వసంత కుమారి జెండావిష్కరణ చేశారు.

● గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని మండల పరిధిలోని పడిదెంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానికుడు యాగంటీశ్వరచారీ క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూత్, కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర ఫలాలు పేదలకు అందించాలి

కర్నూలు(సెంట్రల్) : స్వాతంత్ర ఫలాలను పేదలకు అందించే బాధ్యతను అధికారులు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. దేశానికి స్వాతంత్రం రావడం కోసం గాంధీ మహాత్ముడు, నెహ్రూ, అంబేడ్కర్, సుభాష్ చంద్రబోస్‌లతోపాటు ఎంతో మంది నాయకులు బ్రిటీషు ప్రభుత్వంపై పోరాడారన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను అధికారు లు ఆవిష్కరించి మహనీయులను స్మరించుకున్నా రు. అందులో భాగంగా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుంచి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని, అవి పేదలకు అందినప్పుడే నిజమైన అభివృద్ధి అన్నారు. ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఇళ్లు, కూడు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే కలెక్టరేట్‌పైన జేసీ నారపురెడ్డి మౌర్య జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలకు రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో కె.మధుసూధన్‌రావు, ఏఓ శ్రీనాథ్ పాల్గొన్నారు. అలాగే జేసీనారపురెడ్డి మౌర్య తన క్యాంపు కార్యాలయంలో కూడా జాతీయ జెండాను ఎగుర వేసి పోలీసుల గౌరవవందనం స్వీకరంచారు. సమాచార పౌరసంబంధాల శాఖ ఉప సంచాలకులు కార్యాలయంలో జాతీయ జెండాను డీడీ జయమ్మ ఎగురవేశారు. మువ్వన్నెల జెండాకు వందనం చేసి స్వా తంత్ర సమర యోధుల స్ఫూర్తిని కొనియాడారు. కర్నూలు ఆర్‌డీఓ కార్యాలయ ఆవరణలో ఆర్‌డీఓ హరిప్రసాద్ జాతీయజెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. కర్నూలు అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఐ.విజయశ్రీ జాతీయ జెండాకు వందనం సమర్పించారు.



కలెక్టరేట్‌పైన జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జేసీ నారపురెడ్డి మౌర్య

క్లుప్తంగా

1 నుంచి ధర్మరక్షానిధి సేకరణ



మాట్లాడుతున్న నందిరెడ్డిసాయిరెడ్డి

కర్నూలు(సెంట్రల్) : విశ్వ హిందు పరిషత్ కార్యకలాపాల నిర్వహణ కోసం ఫిబ్రవరి 1 నుంచి మార్చి 1వ తేదీ వరకు ధర్మరక్షానిధి సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. శుక్రవారం నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలోని భారతమాత మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల నుంచి ఇష్టపూర్వకంగానే నిధిని సేకరించాలన్నారు. ఎవరినీ బలవంతం చేయొద్దని సూచించారు. జిల్లాలో 270 గ్రామాల్లో ధర్మ రక్షానిధి సేకరణకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భానుప్రకాష్, అధ్యక్షుడు గోరంట్ల పాల్గొన్నాడు.

31న తలనీలాల వేలంపాట

మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీరంగనాథ స్వామి దేవాలయంలో ఈ నెల 31వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు తలనీలాల వేలం పాట నిర్వహించనున్నట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ దస్తగిరిగౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 2025 ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఏడాది పాటు తలనీలాలు పోగుచేసుకునే హక్కుల కోసం వేలంపాట నిర్వహిస్తామని పాటదారులు లక్ష రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

స్నేహితురాలి చికిత్సకు ఆర్థిక సాయం

తుగ్గలి: 'ఆపదలో అవసరాన్ని.. బాధల్లో మనసును తెలుసుకొని సహాయపడే వాళ్లే నిజమైన స్నేహితులు' ఈ మాటలు కొందరు మిత్రులు అక్షర సత్యం చేశారు. 1996–2001 మధ్యలో జొన్నగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో కలిసి మెలిసి చదువుకున్నారు. వారిలో పీ.కొత్తూరుకు చెందిన వరలక్ష్మి కిడ్నీ వ్యాధికి గురై వైద్యం పొందుతోంది. విషయం నాడు చదువుకున్న మిత్రులకు తెలిసింది. వెంటనే స్పందించి తమ వంతుగా రూ.25 వేలు పోగుచేసి శుక్రవారం మిత్రురాలికి అందజేశారు.

మోదీకి రైతులే బుద్ధి చెబుతారు

● ట్రాక్టర్ల ర్యాలీలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పి.రామచంద్రయ్య

కర్నూలు(సెంట్రల్) : రైతులను మోసం చేసిన మోదీకి వచ్చే ఎన్నికల్లో వారే తగిన బుద్ధి చెబుతారని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పి.రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి అన్నారు. మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారన్నారు. శుక్రవారం నగరంలోని సుందరయ్య సర్కిల్ నుంచి కలెక్టరేట్‌వరకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు ట్రాక్టర్లు, ఆటోలు, స్కూటర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేంద్రం ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడంలేదన్నారు. స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామన్న మోదీ పట్టించుకోవడంలేదన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా కార్యదర్శులు జి.రామకృష్ణ, నాగేంద్రయ్య, ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎండీ అంజిబాబు, ఐఎఫ్‌టీయూజిల్లా కార్యదర్శి భాస్కర్, నాయకులు చంద్రశేఖర్, వెంకటస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం గౌరవాధ్యక్షుడు పి.రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకరరెడి

క్రీడల్లో రాణించాలి



బంతిని కొడుతూ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

కర్నూలు (టౌన్): నేటి యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్టీబీసీ కళాశాల క్రీడా మైదానంలో దేవనగర్ యూత్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని దేవనగర్ యూత్ క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఇందులో భాగంగా స్కూల్ గేమ్స్, ఏపీ సీఎం కప్, ఆడుదాం ఆంధ్ర పేరుతో వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ, పార్టీ నాయకులు గడ్డం రామకృష్ణ, రంగరాజు, నాగలక్ష్మి, రాఘవేంద్ర, శ్రీకాంత్, రసూల్, మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి...

నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం 9వ వార్డు గాజుల వీధిలో జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. తన హయాంలో నగరంలో రూ.720 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతుండటం సంతోషంగా ఉందన్నారు.ఈ నాలుగున్నరేళ్ల ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుల్లమ్మ, పార్టీ నాయకులు నవీన్, నౌషద్, యూసుఫ్, సలీం, నజీమా పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

నగరంలో దోమలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం 6వ వార్డులో నిర్వహించిన ఫాగింగ్ డ్రైవ్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నీలోఫర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉస్తాద్ మహబూబ్ అలీ, హకీం తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కర్నూలు(సెంట్రల్): వెలుగులో పనిచేసే వీఓఏలకు మూడేళ్ల కాలపరిమితికి సర్క్యులర్‌ను రద్దు చేయాలని ఏపీ వెలుగు వీఓఏ యూనిమేటర్ యూనియన్ గౌరవాధ్యక్షుడు జె.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మిక, కర్షక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వీఓఏలకు తక్షణమే హెచ్ఆర్‌పాలసీని అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. రాజకీయ వేధింపులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 30,31 తేదీల్లో విజయవాడలో జరిగే వీఓఏల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

బిల్కిస్ బానో విజయంపై హర్షం

కర్నూలు(అర్బన్): బిల్కిస్ బానో విజయం న్యాయ స్థానాలపై నమ్మకాన్ని మరింత పెంచిందని ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక బీ క్యాంప్‌లోని వేదిక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిల్కిస్ బానో విజయం పట్ల మిఠాయిలు పంపిణీ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు టి. శేషఫణి, ఖదీరుల్లా, భరత్‌కుమార్, డా.హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్యాయానికి గురైన మహిళలు నిరాశ చెందకుండా న్యాయ పోరాటం చేస్తే అంతిమంగా న్యాయం జరుగుతుందన్నారు. వేదిక కమిటీ సభ్యులందరు ఐకమత్యంగా శ్రమించి వేదికను మరింత బలోపేతం చేయాలన్నారు. మహిళలు ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంపై ఉందన్నారు. కార్యక్రమంలో భారతమ్మ, హుసేన్‌బీ, రాధ, ఈరమ్మ, ఆకుతోట పద్మావతి, కొమ్ము పెద్దక్క, ఈశ్వరమ్మ, ఖాసీంబీ, షేకూన్‌బీ, వరలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట



మహిళలతో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త డా.ఆదిమూలపు సతీష్

కర్నూలు సిటీ: వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త డా.ఆదిమూలపు సతీష్, కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలోని 40వ వార్డులో కార్పొరేటర్ విక్రమ సింహా రెడ్డి అధ్యక్షతన డ్వాక్రా మహిళలతో వారు ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ప్రతి పథకంలో వారికే పెద్దపీట వేసిందన్నారు. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, అమ్మ ఒడి, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, స్త్రీనిధి ఇలా పలు పథకాలు అమలు చేస్తున్న జగనన్నకు అండగా నిలబడతామని పలువురు మహిళలు ఈసందర్భంగా పేర్కొన్నారు. 2024లో మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ మండలి సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, జిల్లా యువజన కార్యదర్శి గిరిప్రసాద్, రాము, మహేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం

కోడుమూరు రూరల్: స్థానిక శ్రీస్నేహ వినాయక కల్యాణ మండపంలో శనివారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం ఉంటుందని జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. త్వరలో అనంతపురంలో నిర్వహించనున్న సిద్ధం సభపై సన్నాహక సమావేశం ఉంటుందన్నారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ హాజరవుతారన్నారు.